


# నవభూమి వరంగల్

అనుబంధం

28 ఫిబ్రవరి,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

# 2,3 రోజుల్లో సహాయక చర్యలు పూర్తి



## మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెల్లడి



**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనీ నిష్ణాతులతో రెండు మూడు రోజుల్లో సహాయక చర్యలు పూర్తి చేపట్టనున్నట్లు, మూడు నెలల్లో తిరిగి సోరంగ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఎస్ ఎల్ బి సి క్యాంప్ కార్యాలయం దగ్గర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు చిక్కుడు వంశీకృష్ణ, మాజీ రాజ్యసభ సభ్యుడు వీహెచ్ హనుమంతరావు,తోకలిసి, పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గురువారం ఉదయం దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కటింగ్ నిష్ణాతుల బృందాన్ని చర్యల్లో భాగం చేసినట్లు సహాయక చర్యలు వేగవంతం అయ్యాయని వివరించారు. రెండు మూడు నెలల్లో ఎస్ఎల్బీసీ సొరంగ పనులను ప్రారంభించడం తన దృఢ సంకల్పం అని వివరించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి. ఎస్.ఎల్.బి.సి టన్నెల్ ప్రమాద ఘటనలో టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది కార్మికులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గాన్వేషణను ముమ్మరం చేసినట్లు రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. టన్నెల్ లో ఉన్న నీటిని భారీ పంపులతో బయటికి పంపడం, బురదను తీసివేయడం, ద్వారా డిబిఎం ముందుభాగం చెరుకోనున్నట్లు తెలిపారు. డిబిఎం చివరి భాగాలను గ్యాస్ కట్టర్లు, ప్లాస్మా కట్టర్లతో తొలగించనున్నట్లు మంత్రి వివరించారు. రెండు మూడు రోజుల్లో రెస్క్యూ ఆపరేషన్ పూర్తి చేయనున్నట్లు, తిరిగి సోరంగ పనులు రెండు మూడు నెలల్లో ప్రారంభించనున్నట్లు వివరించారు ఆర్మీ ,నేవీ,ఎన్డీఆర్ఎఫ్, ఎస్ డి ఆర్ ఎఫ్,బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్, ర్యాట్ మైనర్స్, దక్షిణ మధ్య రైల్వే ప్లాస్మా కట్టర్స్, రాబిన్సన్ మైనింగ్ ప్రతినిధులు, మెగా, నవయుగ, కంపెనీల బృందాలు నిరంతరం సమన్వయం తో సహాయక చర్యలు చేపడుతున్నట్లు, టిబియం మిషన్, శిథిలాలను, బురదను సొరంగంలో ప్రమాద స్థలం నుండి బయటికి తేవడం జరుగుతుందని, తెలిపారు. ప్రమాదం జరిగినప్పటి నుండి రాష్ట్ర మంత్రులు నిరంతరం సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ సహాయక కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. సహాయక చర్యలకు ఆటంకంగా మారిన బురద నీటిని తొలగించే ప్రక్రియను మరింత స్పీడ్ పెంచారన్నారు. దేశంలోని మైనింగ్ ప్రమాదాలలో నిష్ణాతులైన వారి సేవలను వినియోగించు కుంటూ, వారి సలహాలు సూచనలు తీసు కుంటూ సహాయక చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ సహాయక చర్యల్లో దేశంలోని మైనింగ్ రెస్క్యూ సిబ్బంది, ఇండియా బోర్డర్స్ ఆర్గనైజేషన్ సేవలను వినియోగించుకుంటున్నట్లు, తెలిపారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై రెస్క్యూ టీంలు దృష్టి సారించాయని,సహాయక చర్యల్లో ఎక్కడ రాజీ పడకుండా రాష్ట్ర ప్రభుత్వం రెస్క్యూ టీం లకు వెసులుబాటు కలిపించిందన్నారు ఆర్మీ నేవీ ఎన్డీఆర్ఎఫ్ ఎస్ డి ఆర్ ఎఫ్, సింగరేణి కాలరీస్ అండ్ మైనింగ్ ప్రతినిధుల బృందం, ర్యాట్ మైనర్ సేవలను వినియోగించుకొని పూర్తి ప్రణాళికతో రెండు, మూడు రోజుల్లో సహాయక చర్యలను వేగవంతం చేస్తున్నట్లు వివరించారు అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ విపత్తుల నిర్వాహణ శాఖా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, నాగర్ కర్నూలు కలెక్టర్ బాధవత్ సంతోష్ జిల్లా, టి.ఎస్. ఎస్. పి.డి. సి.ఎల్. సి.యం. డిముషారాఫ్ అలీ, ఢిల్లీ నుంచి వచ్చిన ఆర్మీ అధికారులు కల్నల్ బ్లాక్ స్మిత్ మెహ్రా, జెపి కంపెనీ ప్రతినిధులు జరుగుతున్న సహాయక చర్యలపై ఉదయం జెపి కంపెనీ బేస్ క్యాంపులో సమీక్ష సమావేశం నిర్వహించారు

# సెంట్రల్ యూనివర్సిటీలో కుప్పకూలిన భవనం

- పడిపోయిన నిర్మాణంలో ఉన్న పరిపాలనా భవనం స్లాబ్
- గాయపడిన కార్మికుడిని ఆసుపత్రికి తరలింపు
- కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్





**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఫిబ్రవరి 27:** గచ్చిబౌలిలోని హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో నిర్మాణంలో ఉన్న భవనం కుప్పకూలింది. పరిపాలన విభాగానికి నూతన భవన నిర్మాణం చేపట్టారు. గురు వారం సాయంత్ర ం అకస్మాత్తుగా స్లాబ్ కూలిపోవడంతో ఓ కార్మికుడికి గాయాలు అయ్యాయి . సమా చారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంలో గాయాల పాలైన కార్మికుడిని అంబులెన్సులో ఆసుపత్రికి తరలించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయిందని ఇంజనీరింగ్ నిపుణులు భావిస్తున్నారు. ఈ ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు డిమాండ్ చేశారు.

## చాకలి ఐలమ్మ యూనివర్సిటీకి

# నిధులు సమకూరుస్తాం

- వీరనారీ చాకలి ఐలమ్మ యూనివర్సిటీని దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దుతాం
- యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్‌ను పరిరక్షించి పునరుద్ధరణ చేస్తాం
- యూనివర్సిటీ నూతన భవన నిర్మాణ ప్రదేశాలు, నమూనాలను పరిశీలించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క







**హైదరాబాద్, ఫిబ్రవరి 27, నవభూమి ప్రతినిధి-** దేశంలోనే ఉత్తమ యూనివర్సిటీగా వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీని తీర్చిదిద్దడానికి ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు కావలసిన నిధులను సమకూరుస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ (కోటి ఉమెన్స్ కాలేజ్)ని సందర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న హెరిటేజ్ బిల్డింగ్స్ ను పరిరక్షణ చేయడంతో పాటు పునరుద్ధరణ చేయడానికి కావలసిన నిధులను ప్రభుత్వం ఇస్తుందని వెల్లడించారు. మహిళా విద్యార్థులకు కావలసిన తరగతి గదులు, ల్యాబ్స్, లైబ్రరీ, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది ఉండడానికి కావలసిన వసతి గృహాలు, యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కార్యాలయం, అతిథి గృహం, ఆడిటోరియం, పరిపాలన విభాగానికి సంబంధించిన భవనాల నిర్మాణాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించి, ఇంజనీరింగ్ అధికారులు రూపొందించిన భవన నిర్మాణ నమూనాలను తిలకించారు. ఇటీవల పునరుద్ధరణ చేసిన దర్బార్ మహల్ హెరిటేజ్ బిల్డింగును పరిశీలించారు. దర్బార్ మహల్ పై అంతస్తులో 1779 - 1947 మధ్య, హైదరాబాదులో పనిచేసిన 57 మంది బ్రిటిష్ రెసిడెంట్లకు సంబంధించిన చిత్రపటాలు, వారి పదవీ కాలంలో హైదరాబాద్ నగర రాజకీయ, సాంస్కృతిక, సామాజిక రంగాల్లో చేసిన అభివృద్ధికి సంబంధించి ప్రదర్శించిన చిత్రపటాలను ఆసక్తిగా తిలకించారు. పూర్వపు బ్రిటిష్ రెసిడెన్సి కి సంబంధించిన చరిత్రను విజిటర్ మేనేజర్ సతీష్ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు సమగ్రంగా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు వీరనారి చాకలి ఐలమ్మ యూనివర్సిటీలో నూతనంగా నిర్వహించే భవనాలకు సంబంధించి రూపొందించిన నమూనాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా విద్యాశాఖ అధికారుల సమక్షంలో ఇంజనీరింగ్ అధికారులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు వివరించారు. యూనివర్సిటీ ప్రాంగణంలో ఉన్న గార్డెన్స్ లో పచ్చదనాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు అందరిని ఆకట్టుకునే విధంగా మూసిని అనుసంధానం చేయడానికి తయారు చేసిన ప్రతిపాదనలను ఉప ముఖ్యమంత్రి కి చూపించారు. యూనివర్సిటీలో నూతనంగా నిర్మాణం చేసే భవనాలు రాబోయే తరాలకు వారసత్వ కట్టడాలుగా చరిత్రలో మిగిలిపోయే విధంగా ఉండాలని, ఆ విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రానా, సాంకేతిక విద్యాశాఖ కమిషనర్ దేవసేన, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ పూజారి గౌతమి, తెలంగాణ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గణపతి రెడ్డి, యూనివర్సిటీ ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ సూర్య ధనుంజయ్, ప్రిన్సిపల్ లోక పావని తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌సీసీ విద్యార్థులకు ప్రశంస పత్రాన్ని అందజేసిన ఆలయ ఈవో

### శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ ఈవో మోహన్ బాబు



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 27–** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైనటువంటి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి సందర్భంగా జాతర విజయవంతం చేయడానికి కృషి చేసిన ఎన్ సీసీ విద్యార్థులకు, శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన ఆలయ ఈవో మోహన్ బాబు, ఎస్ఐ పవన్ కుమార్, ఉప ప్రధాన అర్చకులు డివిఆర్ శర్మ, ఆలయ అర్చకులు అనిల్ శర్మ, సూపర్డెంట్ వెంకటయ్య, ఆలయ సిబ్బంది ఎన్ సీసీ విద్యార్థులకు గురవారం ప్రశంసా పత్రాన్ని అందజేసి అభినందించారు

## ఓటు హక్కును వినియోగించుకున్న దివ్యాంగుడు చీకట్ల శంకర్



**మహాముత్తారం ఫిబ్రవరి27 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడు చీకట్ల శంకర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నాడు. తను అదుడైనప్పటికీ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వృధా చేయకుండా వినియోగించుకున్నట్లు తెలియజేశాడు. అందరికీ అన్ని అవయవాలు సరిగ్గా ఉన్నప్పటికీ ఓటు హక్కును వినియోగించుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అలా చేయకూడదన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని అంధుడైన చీకట్ల శంకర్ అందరికీ ఆదర్శంగా ఉండేలా ఎమ్మెల్సీ ఎన్నికలలో తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.

## ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన దుద్దిల్ల శ్రీనుబాబు



**కాటారం, ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** మెదక్, నిజామాబాద్, ఆదిలా బాద్, కరీంనగర్ పట్టభద్రుల స్థానానికి అలాగే టీచర్స్ ఎమ్మెల్సీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రక్రియను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సహోదరుడు,శ్రీపాద చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుద్దిల్ల శ్రీను బాబు గురువారం రోజున పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో శ్రీను బాబు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఉట్కూరి నరేందర్ రెడ్డి కి ఓటు వేసి గెలిపించాలని సూచించారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పోలింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున సమాయత్తమయ్యారు. కాటారంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,యూత్ కాంగ్రెస్ మంథని నియోజకవర్గ అధ్యక్షులు చీమల సందీప్, ఓబిసి అధ్యక్షులు కొట్టే ప్రభాకర్,కొట్టే శ్రీశైలం,మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్,కడారీ విక్రమ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీటూరు మహేష్,యూత్ నాయకులు సుందిళ్ల ప్రభుదాస్,ఆత్మకూరి కుమార్ యాదవ్, పసుల మొగిలి, పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా పాలకుర్తిలో అన్న ప్రసాద వితరణ

■ **శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ బోనగిరి విద్యాసాగర్**

**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 27–** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో అమావాస్య సందర్భంగా జనగామ జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు, శ్రీ సోమేశ్వర లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ బోనగిరి విద్యాసాగర్ తల్లి కీర్తిశేష్యులు బోనగిరి విజయలక్ష్మి జ్ఞాపకార్థం మండల కేంద్రం లో ఆల్ ఇన్ వన్ సూపర్ మార్కెట్ వద్ద గురువారం మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ. అన్ని దానాల కెల్లా అన్నదానం ముఖ్యమైనదని, పాలకుర్తి మండలంలో ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో ఈ అన్న ప్రసాద కార్యక్రమం చేయడం చాలా అభినందనీయమని అన్నారు. జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో వైశ్యులు ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేయాలని, జిల్లాలో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో చేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్, పాలకుర్తి పట్టణ



ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బోనగిరి రంగయ్య,జిల్లా యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గజ్జి సంతోష్ కుమార్, వాసవి సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు నాగమల్ల సోమేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు చీదర జగదీష్, జిల్లా కార్యదర్శులు నంగునూరు రవీందర్,బోనగిరి కృష్ణమూర్తి,తమ్మి కృష్ణమూర్తి,మారం శ్రీనివాస్, అల్లాడి వెంకటేశ్వర్లు, నంగునూరు మధు, రామగిరి నాగరాజు, తమ్మి రాంబాబు,మారం రవికుమార్,రాపాక సోమశేఖర్,పబ్బ సంతోష్, రాపాక రమేష్, రాపాక ఉదయ్,బోనగిరి భాస్కర్, గట్టు రవి,తమ్మి శ్రీనివాస్, బజ్జురి రమణ,అల్లాడి వాసవి మరియు తదితరులు పాల్గొన్నారు

## పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి

■ **జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27–** పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు.గురువారం పట్టణంలోని ఒక బట్టల షాప్లో మున్సిపల్ సిబ్బంది చేస్తున్న ఆస్తి పన్ను వసూలు విధానాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈనేపథ్యంలో సదరు బట్టల షాప్ యజమాని చెల్లించాలిసిన పన్ను మొత్తాన్ని కలెక్టర్ చేతుల మీదుగా కమిషనర్కి అందించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో పన్ను వసూళ్లు వేగవంతంగా జరుగుతుందన్నారు.గ్రామ పంచాయతీ స్థాయిలో 95 శాతం పన్ను వసూళ్లు పూర్తి అయ్యిందని, మున్సిపల్ పరిధిలో ఇప్పటివరకు 44 శాతం పన్ను వసూళ్లు అయ్యాయయన్నారు ఇందు కోసం మున్సిపల్ పరిధిలో 30 యాక్షన్ టీమ్ స్పెషల్ టీం లను ఏర్పాటు చేశామన్నారు మార్చ్31వరకు వందశాతం పన్ను వసూళ్లు జరిగేలా మున్సిపల్ సిబ్బంది కృషి చేయాలన్నారు.. ఇందుకు ప్రజలు కూడా సహకరించాలన్నారు పన్ను చెల్లించడం కేవలం చట్ట పరమైన బాధ్యత మాత్రమే కాదని పట్టణ అభివృద్ధి కి పన్ను చెల్లింపులు ఎంతో కీలకమన్నారు.అభివృద్ధికి నిధులు సమకూరాలంటే పౌరులు సకాలంలో




పన్నులు చెల్లించాలని దీనిని ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలన్నారు బకాయి దారులు కూడా సకాలంలో పన్ను చెల్లించి బకాయిలను క్లియర్ చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్





**కాటారం,ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం లో గ్రాడ్యుయేట్స్,టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ గురువారం రోజున ప్రశాంతంగా ముగిసింది.పోలింగ్ కేంద్రాలలో మండల అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ కేంద్రాలను (273,498) ఏర్పాటు చేయగా గురువారం సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ కేంద్రం 273 లో టీచర్ల ఓట్లు 40 కి గాను పురుషులు 25,మహిళలు 11, మొత్తం 36 ఓట్లు పోలయినట్లు ( 90 శాతం) అలాగే పోలింగ్ కేంద్రం 498 లో గ్రాడ్యుయేట్ ఓటర్లు 877 కి గాను పురుషులు 479,మహిళలు 227,మొత్తం 706 ఓట్లు పోలయినట్లు (80.50 శాతం) కాటారం మండల తహశీల్దార్ నాగరాజు తెలిపారు.పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్ ఆద్వర్యంలో పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఉదయం నుండి సాయంత్రం వరకు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పోలింగ్ ప్రశాంతంగా కొనసాగింది.

## పోలింగ్ కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఫిబ్రవరి 27:** జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసింది. పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నగరంలోని రిక్కబజార్ స్కూల్ జరుగుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. కేంద్రాల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చేసిన ఏర్పాట్లను పరిశీలించారు పోలింగ్ కేంద్రాల్లో రద్దీ ఎక్కువగా ఉండకుండా ప్రశాంతంగా పోలింగ్ నిర్వహించేందుకు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలింగ్ ముగిసిన అనంతరం ఈవీఎం లను స్ట్రాంగ్ రూంలకు సురక్షితంగా తరలించే విధంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. 7 గురు ఏసీపీలు, 16 మంది సీఐలు, 25 మంది ఎస్సైలు 470 పోలీస్ సిబ్బంది ఎన్నికల బందోబస్తుకు విధులు నిర్వహించినట్లు అయన పేర్కొన్నారు

## మహబూబాబాద్ జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

### జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్





**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 27, నవభూమి:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు మహబూబాబాద్ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంతంగా ముగిసినట్లు జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఎస్పీ సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతి భద్రతలను పర్యవేక్షించాయి. పోలింగ్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బందికి భద్రతా చర్యలపై పలు సూచనలు ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్బీ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, టౌన్ ఇన్స్పెక్టర్ దేవేందర్ ఎస్పీతో పాటు ఉన్నారు

## రేషన్ డీలర్ల తూకపు యంత్రాల పరిశీలన, స్టాంపింగ్

### జిల్లా తూనికల కొలతల అధికారి వి.శ్రీనివాస్



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 27-** జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రంలో గల స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో మండలానికి చెందిన అన్ని గ్రామాల రేషన్ షాప్ లలో ఉన్న తూకపు యంత్రాలను గురువారం జిల్లా తూనికల కొలతల అధికారి వి. శ్రీనివాస్ పరిశీలించి స్టాంపింగ్లు వేశారు. ఈ కార్యక్రమానికి పాలకుర్తి తహసీల్దార్ పొట్టబత్తుల శ్రీనివాస్, ఆర్ఐ రాకేష్ హాజరై పరిశీలించారు

## "సంక్రాంతికి వస్తున్నాం" వరల్డ్ టెలివిజన్

# ప్రీమియర్ ఎంటర్టైన్మెంట్ మీ జీ తెలుగులో!

- **సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, లక్ష్మీ నివాసం ప్రారంభం**

**వరంగల్, 27 ఫిబ్రవరి ( నవభూమి ):** వరుస సూపర్హిట్ సినిమాలు, సరికొత్త కాన్సెప్ట్లతో ఫిక్షన్, నాన్ఫిక్షన్ షోలతో అలరిస్తున్న జీ తెలుగు మరో త్రిపుల్ బొనాంజా ఎంటర్టైన్మెంట్తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ ఏడాది సంక్రాంతి బ్లాక్బస్టర్గా నిలిచిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాని వరల్డ్ టెలివిజ్ ప్రీమియర్గా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. జీ తెలుగు 16 సీరియల్స్ పోటీపడే సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్, మధ్యతరగతి కుటుంబ కథతో ప్రేక్షకులను ఆకట్టకునేలా రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించనుంది. సంక్రాంతికి వస్తున్నాం మార్చి 1(శనివారం)న సాయంత్రం 6 గంటలకు, నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి అతిథులు గా హాజరైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ గ్రాండ్ లాంచ్ మార్చి 2(ఆదివారం) సాయంత్రం 6 గంటలకు, ప్రేమ, బాధ్యత, బంధాలే ప్రధానంగా సాగే సరికొత్త సీరియల్ లక్ష్మీ నివాసం ప్రారంభం మార్చి 3(సోమవారం) రాత్రి 7 గంటలకు.. మీ జీ తెలుగులో! విక్టరీ వెంకటేష్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి చౌదరి ప్రధాన పాత్రల్లో నటించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమా జీ తెలుగు వేదికగా బుల్లితెర ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఈ సినిమా బాక్సాఫీస్ హిట్ గా నిలిచింది. ఈ శనివారం సాయంత్రం 6 గంటలకు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారం కానుంది. జీ తెలుగు ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా




ఎదురుచూస్తున్న నాన్-ఫిక్షన్ షోలలో ఒకటైన సూపర్ సీరియల్ ఛాంపియన్షిప్ ఈ ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభం కానుంది. ఈ లాంచ్ ఎపిసోడ్కి ప్రముఖ నటులు శ్రీకాంత్, రోజా, రాశి, డైరెక్టర్ అనిల్ రావిపూడి, సంక్రాంతికి వస్తున్నాం ఫేమ్ బుల్లిరాజు అతిథులుగా హాజరై మరింత వినోదాన్ని అందించనున్నారు. యాంకర్ రవి, అషు రెడ్డి వ్యాఖ్యాతలుగా వ్యవహరించనున్న ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై ప్రతి ఆదివారం రాత్రి 9 గంటలకు ప్రసారం అవుతుంది.అంతేకాదు, ఆసక్తికరమైన మలుపులతోసాగే సీరియల్స్తో ఆకట్టుకుంటున్న జీ తెలుగు మరో అద్భుతమైన కథతో రూపొందుతున్న లక్ష్మీ నివాసం సీరియల్ని ప్రారంభించబోతోంది. సాధారణ మధ్యతరగతికి చెందిన లక్ష్మి, శ్రీనివాస్ ల ప్రేమకథ ఆధారంగా ఈ సీరియల్ తెరకెక్కుతోంది. ఈ అందమైన కుటుంబ ప్రయాణం గురించి మరింత తెలుసుకోవాలంటే మార్చి 3 సోమవారం నుంచి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు జీ తెలుగులో ప్రసారమయ్యే లక్ష్మీ నివాసం సీరియల్ మిస్కాకుండా చూసేయండి.

## శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు

- **దన్వాడ గ్రామంలో ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం**
- **కళ్యాణంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిల్ల శ్రీనుబాబు**



**కాటారం,ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం దన్వాడ గ్రామంలో గల శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో బుదవారం రోజున సాయంత్రం మహాశివరాత్రి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఉదయం సమయంలో అంకురార్పనం,జలాది పుష్పాది,ధన్యాధివాసం నిర్వహించి,మధ్యాహ్నం సమయంలో గణపతి నవగ్రహ రుద్ర హెూమం వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండే ఆలయ ప్రాంగణం అంతా భక్తుల తో సందడిగా మారింది.భక్తులు ఉపవాసంతో భక్తి శ్రద్ధలతో ఆ శివ పార్వతుల కు అభిషేకాలు,అర్చన లు,ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం సమయంలో ఆలయ ప్రాంగణంలో వేద మంత్రాల



సాక్షిగా ఆలయ పూజారుల ఆద్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సోదరుడు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు చేతుల మీదుగా శివ పార్వతుల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం మహా శివరాత్రి రోజున శివ పార్వతుల కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు రాంభట్ల కృష్ణమోహన్ శర్మ తెలియ జేశాడు.ఈ కళ్యాణ మహెూత్సవానికి వివిధ గ్రామాల నుండి భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చి శివ పార్వతుల కల్యాణాన్ని తిలకించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం వచ్చిన భక్తులకు ఆలయ పూజారి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశాడు.కళ్యాణ మహెూత్సవం అనంతరం వచ్చిన భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం కూడా ఏర్పాటు చేశారు.కల్యాణాన్నివిజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ తరుపున ధన్యవాదాలు తెలియజేసారు.స్వామి వారి కళ్యాణం అనంతరం భజన భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని శివ పార్వతుల సంకీర్తనలతో,భజనలు చేస్తూ జాగరణ చేసారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,భక్తులు,చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు, అధిక సంఖ్యలో మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో

# 'కొర్లకుంట' వారి నూతన కళ్యాణ మండపం

**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 28:** తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గల కళ్యాణ మండపానికి 200 ఏళ్ల చరిత్ర ఉంది. అప్పట్లో సంగమేశ్వర స్వామి కళ్యాణాన్ని జరిపించేందుకు పోలేపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు కొర్లకుంట పెద్ద అప్పయ్య సొంత ఖర్చులతో కళ్యాణ మండపాన్ని నిర్మించారు. అలాగే వారి ఇంటి నుండే ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా శ్రీ గంగా పార్వతీ సమేత సంగమేశ్వర స్వామికి జరిపించే కళ్యాణ మహెూత్సవానికి వేడుకగా నేల తాళాలు నృత్య ప్రదర్శనలతో తలంబ్రాలు తీసుకొని రావడం ఆనవాయితీ. పెద్ద అప్పయ్య మరణాంతరం వారి కుమారులు కొర్లకుంట హనుమయ్య, వెంకట నరసయ్య, రామయ్యలు ఆ ఆనవాయితీని కొనసాగిస్తూ వస్తున్నారు

నవభూమి


# ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల పోలింగ్ తీరును పరిశీలించిన కలెక్టర్

## ఎన్నికల సంఘం ఆదేశాలను తప్పక పాటించాలి

## జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్



**జనగామ నవభూమి ప్రతినిధి-** జిల్లాపరిధిలో జరుగుతున్న వరంగల్ ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికల సందర్భంగా పోలింగ్ నిర్వహణను జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా షేక్ పట్టణంలోని స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, పోలింగ్ స్టేషన్ 5వ నెంబర్, లింగాల ఘనపూరంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల పోలింగ్ స్టేషన్15వ నెంబర్లో జరుగుతున్న పోలింగ్ సరళిని గురువారం పరిశీలించారు.జిల్లాలో పోలింగ్ నిర్వహణ కోసం అన్ని పోలింగ్ స్టేషన్లలో రెవెన్యూ, పోలీస్, వైద్య తదితర శాఖలతో పూర్తి స్థాయిలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.ఎన్నికల సంఘం ఆదేశాలను తూచా తప్పకుండ పాటిస్తూ పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని ఎన్నికల సిబ్బంది ని కలెక్టర్ ఆదేశించారు

# ఎమ్మెల్సీ పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**కాటారం,ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సందర్శించి,పోలింగ్ జరుగుతున్న తీరు,పోలింగ్ కేంద్రాలలో అధికారులు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.రిసెప్షన్ సెంటర్ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సిబ్బందికి,అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో పాటుగా కాటారం తహసీల్దార్ నాగరాజు,ఎస్ఐ అభినవ్, గిర్ధావర్ ,సెక్టరాల్ అధికారి,రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు

# మహాముత్తారంలో ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**మహాముత్తారం ఫిబ్రవరి27 నవభూమి:** మహాముత్తారం మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో పోలింగ్ నిర్వహించగా మండలంలోని పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మహాముత్తారం మండలంలో పట్టబద్రుల మొత్తం ఓట్లు 367 ఉండగా 304 పోలైనట్లు అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మొత్తం మీద మహాముత్తారం మండలంలో ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది



# నిరుపేద కుటుంబానికి బియ్యం అందజేత

## ■ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 27-** పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల జనహిత కార్యక్రమాల స్ఫూర్తితో. మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య స్పందించి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఈ కార్యక్రమాలలో భాగంగా. మృతుడు ఆగయ్య కుటుంబానికి, మండల కేంద్రంలో ఎస్సి కాలనీకి చెందిన యాటాల ఆగయ్య ఇటీవలే అనారోగ్యంతో ఈ నెల 17 వ తేదీన మృతి చెందగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎడవెల్లి సోంమల్లయ్య బాధిత కుటుంబ సభ్యులను గురువారం పరామర్శించి, 50 కిలోల బియ్యం అందజేసి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మృతుడి కుమారులు యాటాల సోమనర్సయ్య, ఐలయ్య, కోడళ్ళు, వెంకటమ్మ, పద్మ, మనవాళ్ళు సోమన్న, పవన్, మహేష్, ప్రేమ్ జీత్, గాయాల సమ్మయ్య, బహుజన కులాల ఐక్య వేదిక నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడవెల్లి వెంకటేశ్వర్లు, దౌపాటి రవి, ఎడవెల్లి సుభాష్, (రిటైర్)డాక్టర్ గద్దల యాకసోమయ్య, ఎడవెల్లి సునీల్ మహాజన్, గాదెపాక రాంచందర్, , రెహమాన్, ఎడవెల్లి కుమార్ , గాదెపాక మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# నీటి సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

## ■ తాగు,సాగునీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి



**జనగామ నవభూమి ప్రతినిధి ఫిబ్రవరి 27-** నీటి సరఫరాపై అధికారులు నిరంతరం పర్యవేక్షించి,తాగు సాగు నీరు సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఆదేశించారు.గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో నీటిపారుదల శాఖ అధికారులతో నీటి వినియోగంపై కలెక్టర్ సమీక్షించారు.రిజర్వాయర్లలోని నీటి మట్టాన్ని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వేసవిని దృష్టిలో పెట్టుకొని నీరు వృధా కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. కాలువలను సందర్శించాలని నీరు వృధా కాకుండా చూడాలని, నీటి వినియోగాన్ని దృష్టిలో పెట్టుకొని పొదుపుగా వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు.అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నీటి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొస్తూ నీటి కొరత రాకుండా చూడాలన్నారు.ఈసమీక్ష సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు ఎస్.ఈ. సుధీర్, స్టేషన్ ఘన్పూర్ ఈ.ఈ. వినయ్ బాబు, జనగాం ఈఈలు ప్రవీణ్, మంగీలాల్, హనుమకొండ ఈఈ సీతారాం తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బేస్ బాల్ పోటీలకు మహబూబాబాద్ జట్లు



**మహబూబాబాద్, నవభూమి ,జిల్లా ప్రతినిధి :-** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఈనెల 28 నుండి మార్చి 2వరకు జరిగే రాష్ట్రస్థాయి బేస్ బాల్ సబ్ జూనియర్ పోటీలకు జిల్లా బాలబాలికల జట్లు మహబూబాబాద్ నుంచి తరలి వెళ్లాయి. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు వచ్చే నెల పంజాబ్ రాష్ట్రంలో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపిక అవుతారు. మహబూబాబాద్ జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికల జట్టు ఈ పోటీలో పాల్గొనేందుకు ఈనెల 25న ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్స్ లో అత్యంత ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా బేస్బాల్ అసోసియేషన్ సెక్రెటరీ కల్లూరి ప్రభాకర్ సాట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పోటీల్లో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఆవారి శ్రీనివాస్, నేరడ జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బాలాజీ నాయక్, ఇనుగుర్తి మోడల్ స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు

# అర్హులైన పేదలందరికీ ఇండ్లు మంజూరు

## ■ ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్



**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 27 :** అర్హులైన పేదలందరి విడుతల వారీగా ఇళ్ళు మంజూరు చేస్తామని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన రేపల్లెవాడ గ్రామంలో గురువారం ఇళ్ల లబ్ధిదారులతో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇళ్ల స్కీమ్లో పైలట్ గా ఈ గ్రామాన్ని ఎందుకు చేయడం జరిగిందన్నారు. ఇళ్ల స్కీంను లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇళ్ల నిర్మాణంలో రాజీ పడే ప్రసక్తి లేదని అన్నారు. ఇళ్ల నిర్మాణం పై నిరంతర పర్యవేక్షణ, నిఘా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే సొమ్మును వృధా చేయకుండా ప్రణాళిక అబద్ధంగా త్వరగా నిర్మించుకోవాలని సూచించారు. సొంతింటి కల పదికాలాలపాటు మన్నికగా ఉండేటట్లు నిర్మించ ుకోవాలన్నారు. దశలవారీగా అర్హులైన అందరికీ ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



**కాటారం,ఫిబ్రవరి 27 నవభూమి ప్రతినిధి:** కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రాడ్యుయేట్స్ ,టీచర్ల ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా 273,498 రెండు పోలింగ్ కేంద్రాలను అధికారులు ఏర్పాటు చేశారు. గురువారం ఈ పోలింగ్ కేంద్రాలలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను కాటారం డీఎస్పీ జి.రామ్మోహన్ రెడ్డి సందర్శించి,పోలింగ్ జరుగుతున్న తీరు,పోలింగ్ కేంద్రాలలో అధికారులు చేసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. రిసెప్షన్ సెంటర్ వివరాలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల సిబ్బందికి,అధికారుల కు,పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, ఎస్ఐ మ్యాక అభినవ్,కాటారం తహసీల్దార్ నాగరాజు,గిర్దావర్,సెక్టరాల్ అధికారి,రెవిన్యూ సిబ్బంది,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మారమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఝాన్సిరెడ్డి

### పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి



**పాలకుర్తి నవభూమి ఫిబ్రవరి 27-** జనగామ జిల్ల దేవరుప్పుల మండలం ధర్మపురం గ్రామంలో మారమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సి రెడ్డి గురువారం అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో ఉండాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, అమ్మవారు చల్లగా చూడాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మహాముత్తారంలోని పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుద్దిల్ల శ్రీనుబాబు

**మహాముత్తారం ఫిబ్రవరి27 నవభూమి:** మహాముత్తారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోదరులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు దుద్దిల్ల శీను బాబు సందర్శించారు. పోలింగ్ కేంద్రం ఆవరణలో ఉన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా చూడాలని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులకు దుద్దిల్ల శీను బాబు సూచించారు



# మహబూబాబాద్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ పరిశీలించిన అదనపు కలెక్టర్







**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 27, నవభూమి:** వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోలింగ్ సరళిని జిల్లా ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీరబ్రహ్మాచారి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, ఓటింగ్ ప్రక్రియను ఆయన సమీక్షించారు. ఓటర్లు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి భద్రతలను పర్యవేక్షించేందుకు అధికారులు, పోలీసులు విస్తృతంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని ఆయన వెల్లడించారు.

# మాజీ ఉప సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్



**మహబూబాబాద్ , నవభూమి, జిల్లా ప్రతినిధి :-** మహబూబాబాద్ నియోజకవర్గంలో నేల్లీకుదురు మండలం ఆలేరు గ్రామ పంచాయితీ బీఆర్ ఎస్ పార్టీ మాజీ ఉప సర్పంచ్ షరీఫ్ గారి తండ్రి మృతి చెందగా మృతికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్ రెడ్డి మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహబూబాబాద్ జిల్లాలో ముగిసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్, 94.47% ఓటింగ్







**మహబూబాబాద్ టౌన్ ఫిబ్రవరి 27,నవభూమి:** మహబూబాబాద్ జిల్లాలో గురువారం (ఫిబ్రవరి 27) జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ శాంతియుతంగా ముగిసింది. సాయంత్రం 4 గంటల నివేదిక ప్రకారం, మొత్తం 94.47 శాతం ఓటింగ్ నమోదైంది. ఎన్నికల అధికారుల ప్రకారం, జిల్లాలో మొత్తం 1,663 ఓటర్లు ఉండగా, వీరిలో 1,571 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. ఉదయం నుంచే పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తరలివచ్చి, శాంతియుతంగా తమ ఓటును వేసేందుకు ఆసక్తి కనబరిచారు. పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠమైన భద్రతా చర్యలు చేపట్టారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని పర్యవేక్షించాయి. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధిక శాతం ఓటింగ్ నమోదవడం పట్ల అధికారులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలతో ఉపాధ్యాయ వర్గం తన హక్కును బలంగా వినిపించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు

# వినోబా నగర్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్న కార్లు

**జూలూరుపాడు,ఫిబ్రవరి 27 (నవభూమి ప్రతినిధి)** మండల పరిధిలోని వినోబానగర్ గ్రామ సమీపంలో కొత్తగూడెం ఖమ్మం ప్రధాన రహదారి పై వెళు తున్న రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటన గురువారం జరిగింది. రెండు వాహనాల్లో ప్రయాణిస్తున్న వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయి. వాహనాలకు తీవ్ర నష్టం వాటిల్లింది.ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న జూలూరుపాడు పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రమాదంలో గాయపడిన తిరుమలరావు, శ్రీనివాస్ అనే వ్యక్తులను 108 అంబులెన్స్ సహాయంతో కొత్తగూడెం జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సంఘటనపై పోలీసులు విచారణ చేస్తున్నారు

